APTEL /26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 186 సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 గురువారం 27 ఆగస్టు 2026 వెల : 05/-



# జనవరి 1 నుంచి 'సంజీవని'

అమరావతి, ఆగస్టు 26 : 2027, జనవరి 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంజీవని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. బుధవారం రాజధాని అమరావతిలో వైద్య ఆరోగ్య సేవలు, సంజీవని ప్రాజెక్ట్ సేవలపై ఆయన సమీక్షించారు. కుప్పం, చిత్తూరు ప్రాంతాల్లో అమలు చేసిన ప్రాజెక్ట్ ఫలితాలను ఆధారంగా చేసుకుని కార్యాచరణ రూపొందించాలని వారికి సీఎం సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండ్యన్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



### ఇతరులకు

# నీతులు చెప్పే

### ముందు చరిత్ర చూసుకోవాలి జగన్

అమరావతి, ఆగస్టు 26 : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వెన్నుపోటు

2లో

# నేపాల్ ప్రధాని బాలెన్ షాతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ

ఆగస్టు 26 : భారత ప్రధాని నరేంద్ర మోదీ.. నేపాల్ ప్రధాని బాలెన్ షాతో బుధవారం ఫోన్‌లో మాట్లాడారు. మెరుపు వరదల కారణంగా జనం ప్రాణాలు కోల్పోవటంపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. వరద పరిస్థితులపై ఆరా తీశారు. అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ మేరకు ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో బుధవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ప్రధాన మంత్రి బాలేంద్ర షాతో మాట్లాడాను. నేపాల్‌లో సంభవించిన వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేశాను. ఈ కష్టసమయంలో నేపాల్‌లోని సోదర సోదరీమణులకు భారతదేశ ప్రజలు అండగా ఉంటారు. నేపాల్‌కు సాధ్యమైనంత వరకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి భారత దేశం సిద్ధంగా ఉంది. సహాయక, రక్షణ చర్యలపై మా బృందాలు పర స్పరం సమన్వయంతో పని చేస్తున్నాయి' అని పేర్కొన్నారు.



105 మంది భారతీయుల గల్లంతు..

ఉద్ధృతంగా ప్రవహించిన భోటేకోశీ నది నువాకోట్, ధాడింగ్ జిల్లాల్లో బీభత్సం సృష్టించింది. టిబెట్ వైపు నుంచి వచ్చిన మెరుపు వరదల కారణంగా పలు ఊళ్లు, బ్రిడ్జ్‌లు, ప్రాజెక్టులు నీటిలో కొట్టుకు పోయాయి. వరద బీభత్సం కారణం గా బుధవారం ఉదయం రసువా జిల్లాలో 1000 మంది నీటిలో కొట్టు కుపోయారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదలో కొట్టుకుపోయిన వారిలో 105 మంది భారతీయులు ఉన్నట్లు తెలుస్తోంది.

### కేసీఆర్ కోసం ఏపీని జగన్

# నాశనం చేశారు

- జగన్ తన పర్యటనలో 102 ప్రాజెక్టులను వెనక్కి నెట్టారన్న కొల్లు రవీంద్ర
- అసెంబ్లీకి రాకుండా జగన్ ప్రెస్‌మీట్‌లకు పరిమితమయ్యారని ఎద్దేవా
- రైతులకు జగన్ ఏం మేలు చేశారో చెప్పాలని డిమాండ్



ఆగస్టు 26 : 2019-2024 మధ్య కాలంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పయనించగా, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్‌కు తలొగ్గి జగన్ రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర ద్రోహం చేశారని ఆయన విమర్శించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏకంగా 102 ప్రాజెక్టుల టెండర్లను రద్దు చేసి అభివృద్ధిని వెనక్కి నెట్టారని, ఆయన హయాంలో జరిగిన అరాచకాలు, దోపిడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని మండిపడ్డారు. చట్టసభలు, అసెంబ్లీ సమావేశాలకు జగన్

2లో

# గల్లంతైన మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారు

- బంగాళాఖాతంలో గల్లంతైన ఏపీ మత్స్యకారుల ఆచూకీ లభ్యం
- పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్న ఏడుగురు జాలర్లు
- బోటులో సాంకేతిక లోపంతో తీరానికి కొట్టుకుపోయిన వైనం
- వారిని స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వ ఏర్పాట్లు



ఆగస్టు 26 : బంగాళాఖాతంలో ఈ నెల ప్రారంభంలో గల్లంతైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏడుగురు మత్స్యకారుల ఆచూకీ లభ్యమైందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ప్రకటించారు. వారంతా సురక్షితంగా ఉన్నారని, దీంతో వారి కుటుంబసభ్యులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఓడలరేవుకు చెందిన ఏడుగురు మత్స్యకారులు ఆగస్టు 3న సముద్రంలోకి వేటకు వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం వారు ఆగస్టు 12 నాటికి తిరిగి తీరానికి చేరుకోవాల్సి ఉంది.

మిగతా 2వ పేజీలో..

# అమరావతి అసెంబ్లీకి సరికొత్త డిజైన్



అమరావతి, ఆగస్టు 26 : ప్రపంచంలోనే అద్భుతమైన రాజధానిగా అమరావతిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాజధాని నిర్మాణంలో భాగంగా అసెంబ్లీ భవనాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీ భవనం పైభాగంలో టవర్ ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి మొత్తం రాజధాని ప్రాంతాన్ని వీక్షించేలా నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో జరిగే నియోజకవర్గాల డీలిమిటేషన్‌ను దృష్టిలో ఉంచుకుని అసెంబ్లీ భవన డిజైన్లపై చర్చించినట్లు మంత్రి తెలిపారు. 265 అసెంబ్లీ

2లో

### హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను

# రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసింది




హైదరాబాద్, ఆగస్టు 26 : కేసీఆర్ పాలన ప్రజల కేంద్రంగా సాగితే.. రేవంత్ పాలన భూముల కేంద్రంగా నడుస్తోందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో 22ఎా బాధితులతో హరీశ్‌రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు.. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ అమ్మేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములన్నీ అమ్ముకుంటూ..

2లో

# హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను రేవంత్ ప్రభుత్వం దెబ్బతీసింది

భావి తరాలకు జాగా లేకుండా చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులనేమో 22-ఏ నిషేధిత జాబితాలోకి.. ప్రభుత్వ భూములనేమో రేవంత్ సోదరుల చేతుల్లోకి నెడుతున్నారని ఆక్షేపించారు. లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొని పారిశ్రామికవేత్తలకు కమీషన్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎప్పుడు హైడ్రా వస్తుందో.. ఎప్పుడు 22-ఏ కింద భూమి లాక్కుంటారోనని ప్రజలు భయపడుతున్నారని అన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో 22-ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం..

రాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను, హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను రేవంత్ ప్రభుత్వం 22-ఏలో చేర్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు ప్రజలను ఆఫీసుల చుట్టూ తిప్పుతూ 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో 22-ఏ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. బ్రోకర్లకు ఎవరూ ఒక్క రూపాయి ఇవ్వొద్దని.. ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యత బీఆర్ఎస్‌దేనని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గల్లంతైన మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారు

అయితే, గడువు దాటినా వారి నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రావడంతో వెంటనే గాలింపు చర్యలు ప్రారంభమయ్యాయి. మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించిన వివరాల ప్రకారం, మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటులో సాంకేతిక లోపం తలెత్తడంతో అది పశ్చిమ బెంగాల్ తీరానికి కొట్టుకుపోయింది. అక్కడి అధికారుల ద్వారా సమాచారం అందుకున్న ఏపీ అధికారులు, బోటు యజమాని సోదరుడైన భవానీ ప్రసాద్‌తో మాట్లాడి మత్స్యకారులంతా క్షేమంగా ఉన్నట్లు ధ్రువీకరించుకున్నారు. వారిని సురక్షితంగా స్వస్థలాలకు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, అధికారుల బృందాన్ని వెంటనే పశ్చిమ బెంగాల్‌కు పంపాలని మంత్రి ఆదేశించారు. మత్స్యకారుల ఆచూకీ కోసం ప్రభుత్వం విస్తృత స్థాయిలో గాలింపు చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇండియన్ కోస్ట్ గార్డ్ (×జ+), నౌకాదళం, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ గాలింపు జరిపారు. మంగళవారం నాడు ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేసి, 15 కోస్ట్ గార్డ్ నౌకలు, నాలుగు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. కోల్‌కతాలోని ఈస్టర్న్, నార్త్-ఈస్టర్న్ కమాండ్‌లను అప్రమత్తం చేయడంతో పాటు, మెరైన్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్ (MRCC) పర్యవేక్షణలో ఎలక్ట్రానిక్ నిఘా కూడా కొనసాగించారు. అవసరమైతే సమాచారం లభించవచ్చనే ఉద్దేశంతో పొరుగు దేశాలైన మయన్మార్, బంగ్లాదేశ్ సముద్రయాన అధికారులను కూడా అప్రమత్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం సమష్టి కృషితోనే మత్స్యకారుల ఆచూకీని కనిపెట్టగలిగామని, ఈ ఆపరేషన్‌లో పాలుపంచుకున్న జిల్లా కలెక్టర్, కమిషనర్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్, కోస్ట్ గార్డ్ సిబ్బందిని మంత్రి అచ్చెన్నాయుడు అభినందించారు.

# ఇతరులకు నీతులు చెప్పే ముందు చరిత్ర చూసుకోవాలి జగన్

రాజకీయాలకు ప్రతిరూపమని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. అలాంటి జగన్.. వెన్నుపోటుపై వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఇతరులకు నీతులు చెప్పే ముందు రాజకీయ చరిత్ర చూసుకోవాలంటూ జగన్‌కు చురకలంటించారు. జూనియర్ డాక్టర్ల స్టైపెండ్ వ్యవహారంలో వైఎస్ జగన్ వైఖరిపై మంత్రి మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ వైసీపీ అధినేతపై మంత్రి సత్యకుమార్ యాదవ్ నిప్పులు చెరిగారు. రిజర్వేషన్లు ప్రకటించడం కాదు.. చట్టబద్ధంగా నిలబెట్టడమే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. జగన్ హయాంలో బీసీ రిజర్వేషన్లు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయని అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధమైన సామాజిక న్యాయం చేస్తోందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. బీసీలను ఓటు బ్యాంకుగా చూసింది జగన్ ప్రభుత్వమేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ గుర్తు చేశారు. బీసీలను పాలనలో భాగస్వాములుగా చేస్తుంది కూటమి ప్రభుత్వమని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటమిపై జగన్‌లో ఇప్పుడే ఆందోళన మొదలైందంటూ ఎద్దేవా చేశారు. ఓటమికి కారణాలు వెతికే పనిలో జగన్ ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. కూటమి హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రజల మద్దతు కూటమి ప్రభుత్వానికే ఉందని జగన్ ఆందోళనతో మరోసారి తేలిపోయిందని మంత్రి వివరించారు.

# కేసీఆర్ కోసం ఏపీని జగన్ నాశనం చేశారు

హాజరుకాకుండా కేవలం ప్రెస్‌మీట్‌లకే పరిమితం కావడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. రైతుల సంక్షేమం గురించి మాట్లాడే జగన్, తన పాలనలో రైతులకు అసలు ఏం మేలు చేశారో చెప్పాలని నిలదీశారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో తమ కూటమి ప్రభుత్వానికి, జగన్ పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ... తమ ప్రభుత్వంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.13,500 కోట్లు ఖర్చు చేయగా, జగన్ తన ఐదేళ్ల కాలంలో వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.800 కోట్లు మాత్రమే వెచ్చించారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా 'ఎల్‌నినో' ప్రభావం ఉన్నప్పటికీ, ఇలాంటి ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొల్లు రవీంద్ర కొనియాడారు.

# అమరావతి అసెంబ్లీకి సరికొత్త డిజైన్

స్థానాలు, 110 శాసనమండలి స్థానాలకు అనుగుణంగా భవన నిర్మాణ డిజైన్‌ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

సందర్శకులకు ప్రత్యేక అనుభూతి

అసెంబ్లీని సందర్శించే ప్రజలకు మంచి అనుభూతి కలిగేలా ప్రత్యేకంగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. గవర్నర్ ప్రసంగించే సమయంలో అసెంబ్లీ, శాసనమండలి సభ్యులు ఒకే చోట కూర్చునేలా సెంట్రల్ హాల్ ఏర్పాటు చేయడానికి అనువుగా డిజైన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణం చుట్టూ పచ్చదనం ఉండేలా, ఒక గార్డెన్‌లా కనిపించే విధంగా అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు మంత్రి తెలిపారు. మంత్రులు, విప్‌లు, కమిటీ చైర్మన్లు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అసెంబ్లీ డిజైన్‌ను రూపొందిస్తున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు.

# బృందా వృద్ధాశ్రమంలో వృద్ధులకు సరుకుల వితరణ



కడప ఆగస్టు 26 : ముద్దనూరు టౌన్ గ్రామ వాస్తవ్యులు ఓబులయ్య రిటైర్డ్ టీచర్ వారి కుమార్తె మేఘన కుమారుడు సాయి, కుటుంబ సభ్యులు కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం ఆజాద్ నగర్ లో ఉన్న బృందా వృద్ధాశ్రమంలో వృద్ధులకు సరుకుల వితరణ ఏర్పాటు చేశారు. వృద్ధులు దైవంతో సమానము ఇలాంటి సేవ చేయడం అదృష్టంగా భావించుకొని భవిష్యత్తులో పేదలకు,వృద్ధులకు, పేద పిల్లలకి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

# గుడివాడలో మిలాద్-ఉన్-నబీ శాంతి ర్యాలీ పాల్గొని సందడి చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, ఆగస్టు 26:ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి స్ఫూర్తిదాయకమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా గుడివాడ పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిలాద్-ఉన్-నబీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ముబారక్ సెంటర్ నుంచి భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నాయకులు ఉత్సాహంగా పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు తమ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నేతలను ఘనంగా సత్కరించారు.మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకుని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శాంతి ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవతా విలువలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ముబారక్ సెంటర్ నుంచి ప్రారంభమైన శాంతి ర్యాలీ బస్టాండ్ సెంటర్, ఏలూరు రోడ్డు, నెహ్రూ చౌక్ సెంటర్, ఎజికె స్కూల్ సెంటర్ మీదుగా సాగి తిరిగి ముబారక్ సెంటర్‌కు చేరుకుంది. ర్యాలీలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ వేడుకలను నిర్వహించారు. ర్యాలీ మార్గంలో ఏర్పాటు చేసిన సాంప్రదాయ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, మైనార్టీ పెద్దలు షేక్ మౌలాలి, షేక్ జానీ షరీఫ్, సయ్యద్ మున్వర్, మహమ్మద్ రఫీ, షేక్ సర్కార్, షేక్ ఇబ్రహీం, కరీముల్లా, సయ్యద్ జబీన్, అబ్బాస్, మైనార్టీ సోదరులు,చిన్నారులు మహమ్మద్ ప్రవర్తన స్తుతిస్తూ ఉత్సాహంగా పాల్గొనగ, యువత బైక్ ర్యాలీ నిర్వహించారు.

# గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు






ఇబ్రహీంపట్నం, ఆగస్టు 26 : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మైలవరం నియోజకవర్గంలో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. గుంటుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ప్రాథమిక వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవసరమైన చోట వైద్య మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ వైద్య పరీక్షలు, ప్రాథమిక చికిత్స, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు తదితర సేవలు ప్రజలకు చేరువ కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నూతన ఆరోగ్య కేంద్ర భవనం అందుబాటులోకి రావడంతో గుంటుపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 36 మంది లబ్ధిదారులకు రూ.16.78 లక్షల సాయం



మచిలీపట్నం, ఆగస్టు 26 : విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అవసరాలకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు బెరాకా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చేయూత అందించారు. మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి.ఎస్. కిరణ్ పాల్ సహకారంతో మొత్తం 36 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 78 వేల విలువైన ఆర్థిక సహాయం, ఇతర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా అవసరాల కోసం రూ.10 లక్షల 37 వేల విలువైన సహాయాన్ని, వైద్య అవసరాల కోసం రూ.1 లక్ష 40 వేల ఆర్థిక సహాయాన్ని, గృహ నిర్మాణానికి రూ.5 లక్షల 2 వేల విలువైన సహాయాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.మొత్తంగా రూ.16 లక్షల 78 వేల మేరకు లబ్ధిదారులకు సహాయం అందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వై. సుబ్బారావు, రాష్ట్ర టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు, ల్యాప్‌టాప్‌లు, నిత్యావసర సరుకులు, గృహ నిర్మాణ సామగ్రిని అందజేశారు.విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.అలాగే వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం, సొంత ఇల్లు నిర్మించుకోవాలనే నిరుపేదల కలను సాకారం చేసేందుకు గృహ నిర్మాణ సామగ్రిని అందించడం ద్వారా బెరాకా మినిస్ట్రీస్ మానవతా దృక్పథంతో సేవలందిస్తోందని తెలిపారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తూ విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలకు బెరాకా మినిస్ట్రీస్ అండగా నిలుస్తోందని నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ బి.ఎస్. కిరణ్ పాల్ సహకారంతో భవిష్యత్తులో కూడా మరింత మంది పేదలకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి వెంకట స్వామి,చిన్నం శివ, గండికోట అంజిబాబు, బెరకా మినిస్ట్రీస్ కార్యవర్గ సభ్యులు అడపా గణేష్, సాయి, తిరుమని వెంకటేశ్వర రావు, కప్పిరి , శ్రీమతి కాగిత రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి





మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 26; నేటి శుభోదయ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాచర్ల పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది నిరసన ర్యాలీ నిర్వహించారు. రింగ్ రోడ్డులోని సెయింట్ జేవియర్ స్కూల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా మల్లేపల్లిలో ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఘటన, విశాఖపట్నంలో ఎల్‌కేజీ విద్యార్థి మృతి ఘటన పాఠశాలల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. ఉపాధ్యాయుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు పాఠశాలల్లో రక్షణ చర్యలను పటిష్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం మాచర్ల మండల రెవెన్యూ అధికారి బి. కిరణ్‌కుమార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ బి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉన్నత విలువలతో కూడిన విద్యను అభ్యసించి, ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా విద్యను పొందడం వల్లే తాము నేడు ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు ఉపాధ్యాయుల భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు. ఎంఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులను క్రమశి?

## సేవకు ప్రతిరూపం విశ్వమాత మదర్ థెరిసా



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 26 ; నేటి శుభోదయ సేవకు ప్రతిరూపంగా, తన జీవితాన్ని మానవ సేవకే అంకితం చేసిన విశ్వమాత మదర్ థెరిసా అని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. మదర్ థెరిసా 116వ జయంతి సందర్భంగా బుధవారం మాచర్ల పట్టణంలోని బీసీ నవచైతన్య వేదిక సంఘ కార్యాలయంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. మదర్ థెరిసా 1910 ఆగస్టు 26న అప్పటి ఒట్టోమన్ సామ్రాజ్యంలోని స్కోప్జే నగరంలో జన్మించారని తెలిపారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన ఆమె, భారతదేశానికి సేవ చేయాలనే సంకల్పంతో కలకత్తాకు వచ్చారని పేర్కొన్నారు. అక్కడి పేదల కష్టాలను చూసి చలించిపోయి, 1950లో 'మిషనరీస్ ఆఫ్ చారిటీ' సంస్థను స్థాపించి నిరుపేదలు, రోగులు, అనాథలు, అభాగ్యులకు నిస్వార్థ సేవలు అందించారని తెలిపారు. నిరాశ్రయులు, హెచ్ఐవీ/ఎయిడ్స్, క్షయ వ్యాధిగ్రస్తులకు సైతం ఆశ్రయం కల్పించి మానవతా సేవలు అందించారని అన్నారు. నలుగురికి సహాయం చేయడానికి డబ్బు ఒక్కటే అవసరం లేదని, మంచి మనసు, మానవత్వం ఉంటే చాలని ప్రపంచానికి చాటిచెప్పిన మానవతావాది, త్యాగశీలి, ప్రేమామయి మదర్ థెరిసా అని కొనియాడారు. ఆమె అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అనేక పురస్కారాలు లభించాయని, 1979లో నోబెల్ శాంతి పురస్కారం, 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' అందుకున్నారని తెలిపారు. 1997 సెప్టెంబర్ 5న కలకత్తాలో మదర్ థెరిసా మరణించారని, అనంతరం 2016 సెప్టెంబర్ 4న వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ ఆమెను 'సెయింట్ తెరిసా ఆఫ్ కలకత్తా'గా అధికారికంగా ప్రకటించారని వివరించారు. మదర్ థెరిసా జీవితం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్నిఅందుకున్నారని తెలిపారు. 1997 సెప్టెంబర్ 5న కలకత్తాలో మదర్ థెరిసా మరణించారని, అనంతరం 2016 సెప్టెంబర్ 4న వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు ముందుకు రావాలని డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నవచైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య, సీనియర్ దళిత నాయకులు ఆరుమళ్ల ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు

# గోవింద నామస్మరణతో వైభవంగా శ్రీగిరి గిరిప్రదక్షిణ

– కోలాట నర్తనతో శ్రీనివాసుని అర్చించిన గోకులం కోలాట భజన మండలి సభ్యులు--- గోపూజ, పల్లకీ సేవ, రక్షాబంధన్ వేడుకలు





ఒంగోలు, ఆగస్టు 26, నేటి శుభోదయ ::: శ్రావణ మాసం శుక్ల త్రయోదశి, ఆగస్టు 26వ తేదీ బుధవారం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీగిరి గిరిప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తుల గోవింద నామస్మరణతో... గోకులం కోలాట భజన మండలి సభ్యులు కోలాట నర్తనతో శ్రీనివాసుని అర్చించారు. ఆద్యంతం భక్తి ప్రపత్తులతో వైభవంగా గిరిప్రదక్షిణ చేశారు. స్థానిక శ్రీగిరి పాదపీఠం వద్దనున్న బాపూజీ గోశాలలో గోపూజతో పాటు శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మాలలతో అలంకరించిన పల్లకిలో ఇరుదేవేరులతో శ్రీ వెంకటేశ్వర స్వామివారు శ్రీగిరి గిరిప్రదక్షిణ మార్గంలో భక్తులను అనుగ్రహించారు. శంఖ, చక్ర తిరునామాలను ధరించిన భక్తులు పద్మనాభుని స్మరిస్తూ పారవశ్యంతో శ్రీగిరి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తాదాత్మ్యం చెందారు. గోమాత ముందుండగా మంగళ వాయిద్యాల నడుమ భక్తులు భాగవతోత్తముని పల్లకిని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. శ్రావణ మాస పౌర్ణమి రాఖీ పండుగ సందర్భంగా భక్తులకు రాఖీలు పంపిణీ చేశారు, ఒకరికొకరు రాఖీలు కట్టుకొని నాకు నీవు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి ధర్మానికి రక్ష లోకానికి సర్వేశ్వరుడు శ్రీనివాసుడే రక్ష అంటూ ధ్వజ ప్రణామం చేశారు. గిరి ప్రదక్షిణ ఆద్యంతం శ్రీ గోకులం కోలాట భజన మండలి సభ్యులు పలు గీతాలకు కోలాట నర్తన చేశారు. శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ సేవను పడుచూరి రామస్వామి పద్మజ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్త జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ధనిశెట్టి రామునాయుడు, సామి రాఘవేంద్ర, పెనుగొండ శ్రీనివాసరావు, గ్రంధి శ్రీనివాసులు, మధుసూధన రావు, రాఘవ రెడ్డి దంపతులు, శ్రీరాం వెంకటశ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వెంకట వసంత, వెంకట వైష్ణవి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# మాచర్ల నియోజకవర్గ ప్రజలకు ఉపశమనం



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 26 ; నేటి శుభోదయ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువకు అధికారులు నీటిని విడుదల చేశారు. కుడి జలవిద్యుత్ కేంద్రంలోని మొదటి యూనిట్‌ను ప్రాజెక్టు ఈఈ రమేష్, జెన్‌కో అధికారులు స్విచ్ ఆన్ చేసి 2,000 క్యూసెక్కుల నీటిని కుడి కాలువలోకి విడుదల చేశారు. తాగునీటి అవసరాల కోసం కుడి కాలువకు మొత్తం 8 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. విడుదలైన నీటిని కుడి కాలువ పరిధిలోని చెరువులు, కుంటలకు మళ్లించి నిల్వ చేసుకోవాలని, ఆయా ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. సాగర్ జలాల విడుదలతో కుడి జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కూడా ప్రారంభమైంది. తాగునీటి కోసం నీటిని విడుదల చేయడంతో మాచర్ల నియోజకవర్గంతో పాటు కుడి కాలువ పరిధిలోని ప్రజలకు ఉపశమనం లభించనుంది. చెరువులు, కుంటల్లో నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా రానున్న రోజుల్లో తాగునీటి తాగునీటి కోసం నీటిని విడుదల చేయడంతో మాచంసమస్యను అధిగమించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# ఎంపీ బాలశౌరి చొరవతో సద్దుమణిగిన మచిలీపట్నం జనసేన వివాదం



మచిలీపట్నం, ఆగస్టు 26 నేటి శుభోదయ: మచిలీపట్నం జనసేన పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న అంతర్గత విభేదాలకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి చొరవతో పరిష్కారం లభించింది. మచిలీపట్నం మేయర్ అంశానికి సంబంధించి కొట్టే వెంకట్రావు, బండి రామకృష్ణ అనుచరుల మధ్య నెలకొన్న విభేదాలపై ఎంపీ బాలశౌరి ఇరువర్గాలతో చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్కరూ శిరసావహించి, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఎటువంటి కార్యక్రమాలు లేదా చర్యలకు భవిష్యత్తులో పాల్పడకూడదని ఇరువర్గాలకు స్పష్టం చేశారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అందరూ ఐక్యతతో, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ బాలశౌరి చొరవతో ఇరువర్గాల మధ్య నెలకొన్న అపార్థాలు తొలగి, మచిలీపట్నంలో నెలకొన్న వివాదం సద్దుమణిగింది వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా, జనసేన సిద్ధాంతాలు, పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలశౌరి సూచించారు.పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా అందరూ ఐక్యతతో, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీ బాలశౌరి చొరవతో ఇరువర్గాల మధ్య నెలకొన్న అపార్థాలు తొలగి, మచిలీపట్నంలో నెలకొన్న వివాదం సద్దుమణిగింది. పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగేందుకు మార్గం సుగమమైంది.

# గుడివాడ పట్టణపుర వీధుల్లో మిలాద్ ఉన్ నబి పర్వదిన ర్యాలీ

గుడివాడ, ఆగష్టు 26 నేటి శుభోదయ : ముస్లింలకు పవిత్రమైన మిలాద్ ఉన్ నబి పర్వదిన వేడుకలు గుడివాడ పట్టణంలో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం తెల్లవారు 5.20కు పట్టణంలోని మసీదులలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బంటుమిల్లి రోడ్డులోని మియాఖాన్(పెద్ద మసీదు) వద్ద నుండి పట్టణ పురవీధుల్లో మిలాద్ ఉన్ నబి పర్వదిన శాంతి ర్యాలీను ముస్లిం సోదరులు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని గుడివాడ మైనార్టీ పెద్దలు, మత గురువులు తెలియచేశారు. ప్రజలందరూ మహమ్మద్ ప్రవక్త సూక్తులను ఆచరిస్తే ప్రపంచశాంతి నెలకొనడమే కాకుండా, అందరూ సుభిక్షంగా ఉంటారని ఈ సందర్భంగా మత గురువులు తెలియజేశారు. ర్యాలీలో మియాఖాన్ మసీద్ ఇమామ్ అజిగర్ అలీ,జామియా మసీద్ ఇమామ్ ఆఫీస్ అబ్దుల్ అజీస్, మియా ఖాన్ మసీద్ కమిటీ మరియు జమాత్ సభ్యులు, మైనార్టీ పెద్దలు



ఎస్.కే అలీ సాహెబ్, షేక్ వలి,షేక్ ఖాజా, షేక్ షాహిద్, కరీముల్లా బేగ్ ,అబ్దుల్ రషీద్, నాగుల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# 28న చింతలాయపల్లిలో శ్రీ జయ కంబగిరి స్వామి కళ్యాణ మహోత్సవం



యాడికి ఆగస్టు 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల పరిధిలోని చింతలాయపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మి కంబగిరి స్వామి, శ్రీ సాక్షి చౌడేశ్వరీ దేవి ఆశీర్వాదంతో, ఉపాసకుడు శ్రీ వంకం గోవర్ధన్ స్వామి చేతుల మీదుగా ఈ నెల 28న శ్రీ ఆదిలక్ష్మి సద్దలక్ష్మి సమేత శ్రీ జయ కంబగిరి స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, మూలవిరాట్లకు పంచామృతాభిషేకం, నవగ్రహ హోమం, నరసింహ హోమం, ప్రత్యంగిరా హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 10:20 గంటల నుంచి మధ్యాహ్నం 12:15 గంటల మధ్య అభిజిత్ లగ్నంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుంది. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4 గంటల నుంచి శ్రీ జయ కంబగిరి స్వామి, శ్రీ సాక్షీ చౌడేశ్వరీ దేవి గ్రామోత్సవం నిర్వహించనున్నారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో జరుగుతున్న ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. అలాగే కార్యక్రమానికి ధన, ధాన్య, వస్తు రూపంలో సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు...

# గుడివాడలో నూతన వడ్లమూడి ఫిట్నెస్ సెంటర్ ప్రారంభించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## -యువత ఆరోగ్యానికి, క్రీడల అభివృద్ధికి ఫిట్నెస్ సెంటర్లు అవసరం:ఎమ్మెల్యే రాము





గుడివాడ ఆగష్టు 26 నేటి శుభోదయ : స్థానిక ఏలూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ సెంటర్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫిట్నెస్ సెంటర్ ప్రత్యేకతలను ఎమ్మెల్యే రాము, పట్టణ ప్రముఖులకు నిర్వాహకురాలు అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ వడ్లమూడి శిరోమణి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించి గుడివాడ ఖ్యాతిని పెంచిన వెయిట్ లిఫ్టర్ శిరోమణి ఫిట్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువత ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు, క్రీడల్లో రాణించేందుకు ఇటువంటి ఫిట్నెస్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. గుడివాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు మంచి ఆశయంతో ఏర్పాటు చేసిన వడ్లమూడి ఫిట్నెస్ సెంటర్‌ను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. యువత ఫిట్‌నెస్‌తో పాటు క్రీడా రంగంలో కూడా రాణించేలా ఇటువంటి వేదికల అన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ పొట్లూరు వంశీ, గుడివాడ బీజేపీ అధ్యక్షుడు ఆర్కే, పట్టణ ప్రముఖులు దండమూడి జయలక్ష్మి, బొగ్గారపు తిరుపతయ్య, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, పలువురు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులు, ఫిట్నెస్ ప్రియులు తదితరులు పాల్గొన్నారు.

# "స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ అండగా నిలిచి శాసనసభ్యులు బొలిశెట్టికి అండగా ఉండి కూటమి అభ్యర్థులను గెలిపించాలి ఎంపీపీ కట్టుబోయిన"

పెంటపాడు ఆగస్టు 26 (నేటి– శుభోదయ) స్థానిక సంస్థల ఎన్నికలలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కు అండగా నిలిచి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన ఎస్సీ స్మశాన వాటిక విశ్రాంతి భవన నిర్మాణ పనులను మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో ఆమె పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ గతంలో పెంటపాడు మండలం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గం అనుసంధానరహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జట్లపాలెంలో ఎస్సీ స్మశాన వాటిక విశ్రాంతి భవనానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు కేటాయించినట్లు వివరించారు. ఎస్సీ కాలనీ వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి రూ.16లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. గౌడ పేటలో అసంపూర్తిగా నిలిచిన రహదారి నిర్మాణానికి మరో రూ.2 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ ఖండవల్లి మణిరాజు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా విశ్రాంతి భవనం అసంపూర్తిగా నిలిచిందన్నారు. కమ్యూనిటీ హాల్ గా వినియోగించుకునేందుకు సహకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎంపీపీ వెంకటలక్ష్మిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ సోదరులు విరాళాలు సేకరించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బేస్మెంట్ వేశారన్నారు. దీనిని పూర్తి చేసేందుకు మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు కేటాయించిన ఎంపీపీ వెంకటలక్ష్మీ, తాజా మాజీ సర్పంచ్ మణిరాజు, లకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబి మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అనే విధంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఎంపీపీ వెంకటలక్ష్మి ముందుకు నడుస్తూ మండల పరిషత్ నుంచి నిధులిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. అతి తక్కువ కాలంలోనే మండల అభివృద్ధికి కృషి చేసిన ఎంపీపీ వెంకటలక్ష్మి కి ధన్యవాదాలు తెలిపారు.

బుధవారం పెంటపాడు మండలం జట్లపాలెం గ్రామంలో అసంపూర్తిగా నిలిచిన ఎస్సీ స్మశాన వాటిక విశ్రాంతి భవన నిర్మాణ పనులను మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో ఆమె పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ గతంలో పెంటపాడు మండలం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గం అనుసంధానరహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జట్లపాలెంలో ఎస్సీ స్మశాన వాటిక విశ్రాంతి భవనానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు కేటాయించినట్లు వివరించారు. ఎస్సీ కాలనీ వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి రూ.16లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. గౌడ పేటలో అసంపూర్తిగా నిలిచిన రహదారి నిర్మాణానికి మరో రూ.2 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ ఖండవల్లి మణిరాజు మాట్లాడుతూ గత 15 ఏళు గా విశ్రాంతి భవనం అసంపూర్తిగా నిలిచిందన్నారు. కమ్యూనిటీ హాల్ గా వినియోగించుకునేందుకు సహకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎంపీపీ వెంకటలక్ష్మిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ సోదరులు విరాళాలు సేకరించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బేస్మెంట్ వేశారన్నారు. దీనిని పూర్తి చేసేందుకు మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు కేటాయించిన ఎంపీపీ వెంకటలక్ష్మీ, తాజా మాజీ ఈ క్రమంలోనే జట్లపాలెంలో ఎస్సీ స్మశాన వాటిక విశ్రాంతి



భవనానికి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలు కేటాయించినట్లు వివరించారు. ఎస్సీ కాలనీ వెల్నెస్ సెంటర్ నిర్మాణానికి రూ.16లక్షలు మంజూరైనట్లు వెల్లడించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. గౌడ పేటలో అసంపూర్తిగా నిలిచిన రహదారి నిర్మాణానికి మరో రూ.2 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ ఖండవల్లి మణిరాజు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా విశ్రాంతి భవనం అసంపూర్తిగా నిలిచిందన్నారు. కమ్యూనిటీ హాల్ గా వినియోగించుకునేందుకు సహకరించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఎంపీపీ వెంకటలక్ష్మిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్టుబోయిన కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ సోదరులు విరాళాలు సేకరించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బేస్మెంట్ వేశారన్నారు. దీనిని పూర్తి చేసేందుకు మండలసర్పంచ్ మణిరాజు, లకు కృతజ్ఞతలు తెలిపారు. జనసేన మండల అధ్యక్షుడు పుల్లా బాబి మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అనే విధంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఎంపీపీ వెంకటలక్ష్మి ముందుకు నడుస్తూ మండల పరిషత్ నుంచి నిధులిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు. అతి తక్కువ కాలంలోనే మండల అభివృద్ధికి కృషి చేసిన ఎంపీపీ వెంకటలక్ష్మి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరమానందయ్య చౌదరి, మాజీ ఉపసర్పంచ్ హనుమంతు, సత్యనారాయణ, కుదుళ్ళ శ్రీనివాస్, మట్టా సత్యనారాయణ, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరాముడు యాదవ్ ను పరామర్శించిన సీపీఐ నాయకులు



యాడికి ఆగస్టు 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు, పెద్దవడుగూరు సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ కు ఇటీవల కర్నూలు జిల్లాలోని శ్రీ చక్ర హాస్పిటల్ లో మోకాలు సర్జరీ చేయించుకున్నారు. సర్జరీ అనంతరం స్వగ్రామమైన తిమ్మాపురంలో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరాముడు యాదవ్ ను బుధవారం సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, యాడికి మండల సీపీఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జూటూరు బ్రదర్స్ ఇస్మాయిల్, అబ్దుల్ రజాక్, సుదర్శన్ రెడ్డి లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యయాదవ్ ను బుధవారం సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, యాడికి మండల సీపీఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జూటూరు బ్రదర్స్ ఇస్మాయిల పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# అపర భగీరథుడు చంద్రబాబు





అనంత పురం బ్యూరో ఆగస్టు 26 నేటి శుభోదయ అపర భగీరథుడు చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమకు జలకళ వచ్చిందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మె నీవా కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు.ముందుగా కాలువలో పూజలు నిర్వహించి గంగలో సారె వదిలారు. అనంతరం మారాల పంచాయతీలో నిర్వహించిన 'ఇంటింటా తెలుగుదేశం' ప్రచార కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పరిశీలకులు పార్వతమ్మ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు హాజరై కూటమి ప్రభుత్వంలో ఈ రెండేళ్లలో జరిగిన సంక్షేమం ,అభివృద్ధిపై కర పత్రాల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలకు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు రాయలసీమకు జలాలను తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. సాగునీటి వనరులను అభివృద్ధి చేసి రైతులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలోని 193 చెరువులకు నీరు అందించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.పుట్టపర్తి పెట్టుబడులు..పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తిలో సుమారు లక్ష కోట్ల పెట్టుబడులతో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు కానుందని, ఆమడగూరులో రూ.51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటవుతోందని చెప్పారు. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యం. పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అతి త్వరలో అర్హులైన పేదలకు నూతన పింఛన్లు, పక్కా గృహాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సహకారం, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# న్యూటన్స్ కాలేజీలో 'స్ట్రెస్ ఫ్రీ లైఫ్'పై అవగాహన



అలుగురాజుపల్లి, ఆగస్టు 26: న్యూటన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో కళాశాల సిబ్బంది కోసం 'స్ట్రెస్ ఫ్రీ లైఫ్' (ఒత్తిడి రహిత జీవనం)పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బెంగళూరుకు చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో-ఆర్డినేటర్ శ్రీ కె. సురేష్, శ్రీ టి. వినయ్ పాల్గొని ఒత్తిడి వల్ల కలిగే ప్రభావాలు, ఒత్తిడికి ప్రధాన కారణాలు, దానిని అధిగమించే మార్గాలను వివరించారు. ప్రశాంతమైన జీవనం, సానుకూల ఆలోచనలు, శ్వాస సాధనలు, ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం సిబ్బందికి ఒత్తిడిని అధిగమించేందుకు ఉపయోగపడే వివిధ శ్వాస, ధ్యాన సాధనలను ప్రత్యక్షంగా చేయించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ శ్రీ జిన్నా శ్రీనివాస రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ శ్రీ జిన్నా చక్రధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బి. నరసింహారావు, ఏఓ శ్రీ భాస్కర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల సిబ్బందిలో మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవనశైలి, విధుల్లో సమర్థత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# మగ్గం నేసే ప్రతి నేతన్నకూ 'నేతన్నల సేవలో'

**-రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత-మొదటి విడతలో 71,536 మందికి ఆర్థిక సాయం-రెండో విడతలో మిగిలిన అర్హులకు రూ.25 వేలు అందజేస్తాం -కొత్తగా 36,617 దరఖాస్తులు రాక -ఈ నెలాఖరు వరకూ లబ్ధిదారుల ఎంపిక-ఆ వెంటనే బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయం జమ-చేనేతల వెంటే కూటమి ప్రభుత్వం-నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం-ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా 'నేతన్నల సేవలో' అమలు చేస్తున్నాం-నేతన్నల సేవలో పథకంపై గొడ్డలి పార్టీ కుట్రలు-వైసీపీ ట్రాప్ లో నేతన్నలు పడొద్దు -మంత్రి సవిత పిలుపు**

